నవతెలంగాణ

మెదక్

1

శుక్రవారం | 03 జనవరి 2025 | www.navatelangana.com

సీఎంను కలిసిన సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్

నవతెలంగాణ-సిద్ధిపేట



హైదరాబాదులోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను సిద్ధిపేట కాంగ్రెస్ కౌన్సిలర్ సాకి ఆనంద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ప్రజల మద్దతు కూడా రోజురోజు కాంగ్రెస్ పార్టీకి పెరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి తనను కలవడానికి అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

స్పీకర్‌ను కలిసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



గురువారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను దుబ్బాక నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చెరుకు విజయ్ రెడ్డి (అమర్), సోలిపేట ప్రసాద్ రెడ్డి తదతరులు ఉన్నారు.

4, 5వ తేదిలలో విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలు

యూనియన్ అధ్యక్షులు ఎం.నర్సింలు

నవతెలంగాణ-తూప్రాన్



సిద్ధిపేటలో ఈ నెల 4,5వ తేదిలలో జరిగే తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ (సీఐటీయూ) యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టిఎస్ యు ఈఈ యు,సి ఐ టి యు యూనియన్ అధ్యక్షులు యం. నర్సింలు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై కూలంకషంగా చర్చలు జరుగుతాయన్నారు. ఈ మహాసభలలో యూనియన్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.సుధాభాస్కర్‌తో పాటు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఈఈఎఫ్ఐ) జాతీయ కార్యదర్శి సుదీప్ దత్త ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారన్నారు. మహాసభల నిర్వహణ కోసం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 200 మంది ప్రతినిధులు మహాసభలకు హాజరవుతారన్నారు. ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని అప్పనంగా ప్రవేట్‌కు దోచి పెట్టేందుకు మోడీ సర్కార్ చేస్తున్న విధాన నిర్ణయాలు, వాటిని ఎలా తిప్పుకొట్టాలనే అంశాలపై చర్చలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలోని విద్యుత్ రంగ కార్మికుల సమస్యలపై కూలంకషంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తుందన్నారు. రాష్ట్ర మహాసభలలో మెదక్ జిల్లా నుంచి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

వికటించిన వైద్యం ఆసుపత్రి పాలైన వృద్ధురాలు

రోగం ఒకటైతే మందు మరొకటి

నవతెలంగాణ-టేక్మాల్





వైద్యం వికటించి వృద్ధురాలు ప్రైవేట్ ఆసుపత్రి పాలైన సంఘటన మండల పరిధిలోని ఇలకుర్తి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పట్లోళ్ల సంఘం అనే వృద్ధురాలు గ్యాస్‌ట్రబుల్‌తో బాధపడుతూ పల్లె దావకానికి వెళితే మిడిమిడి జ్ఞానంతో వైద్య సిబ్బంది ఇచ్చిన మందులను వేసుకుంటే ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న వైనం వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే టేక్మాల్ మండల పరిధిలోని ఎలకుర్తి గ్రామానికి చెందిన పట్లోళ్ల సంగమ్మ అనే వృద్ధురాలు గ్యాస్ ట్రబుల్‌తో బాధపడుతూ సమీపంలోని పల్లె దావఖానాను ఆశ్రయించింది . అక్కడున్న వైద్య సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో గ్యాస్ ట్రబుల్‌కు మందులు ఇవ్వకుండా, దురదకు వాడే బెంజీన్ హెక్సా క్లోరైడ్ మందు సీసాను ఇచ్చి తాగమని చెప్పారట, వారు చెప్పినట్టుగానే తాగడంతో, వాంతులు విరోచనాలు చేసుకొని ఆసుపత్రిలో చేరింది. రెండు రోజులుగా మెదక్ లోని రష్ ఆసుపత్రిలో చికిత్స పొందింది. ఇందుకుగాను సుమారు రూ.30 వేలు ఖర్చు చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మల్గి మల్లన్న గట్టుకు బోర్ తవ్వకం



నవతెలంగాణ-న్యాల్ కల్

మల్గి మల్లన్న గట్టుకు సొంత ఖర్చుతో కొలన్ నరసింహారెడ్డి దాతగా ముందుకు వచ్చి బోర్ వేయించారు. ఆలయ నీటి సౌకర్యం తీర్చేందుకు తాజా మాజీ సర్పంచ్ జె.మారుతి దృష్టికి తీసుకువెళ్లారు దాత నరసింహారెడ్డి ముందుకు రావడం పట్ల మల్గి ఆలయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఆలయానికి బోర్ వేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లన్న ఆలయ కమిటీ అధ్యక్షులు తాజా మాజీ సర్పంచ్ మారుతి, భూమారెడ్డి, శ్రీపతి శివ నంద, రాజు, తదితరులున్నారు.

ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- కొమురవెల్లి

కొమురవెల్లి మండల కేంద్రంలో జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచన మండపంలో ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి వేద పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యకర్తల నడుమ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మల్లన్న ఆలయ పాలకమండలి సభ్యులు, అభిమానులు తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌తో కేఎస్ పీపీ అవగాహన

- 2.5 కోట్ల మంది భారత పౌర సేవకుల సామర్థ్యం బలోపేతం లక్ష్యం



నవతెలంగాణ-పటాన్‌చెరు

భారత ప్రభుత్వంలోని కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ (సీబీసీ)తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) గురువారం న్యూఢిల్లీలోని సీబీసీ కార్యాలయంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వంలోని మానవ వనరుల నిర్వహణ పద్ధతులను మెరుగుపరచడం, భారతదేశంలోని 2.5 కోట్ల పౌర సేవకుల సామర్థ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ నాలెడ్జ్ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకుంది. ఈ అవగాహనా ఒప్పందంపై సంతకాల కార్యక్రమంలో కేఎస్ పీపీ తరఫున డీన్, పూర్వ రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్, డాక్టర్ షరీక్ హసన్ మనజీర్‌లు, సీబీసీ ప్రతినిధి బృందంలో మానవ వనరుల విభాగం సభ్యుడు డాక్టర్ ఆర్. బాలసుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి ఎస్.పీ. రాయ్, ఇతర అధికారులు రాహుల్ పోర్వాల్, నికితా సురానా తదితరులు పాల్గొన్నారు. భారత ప్రభుత్వం, దాని మానవ వనరుల అభ్యాసాలు, సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను చేపట్టడం ద్వారా భారతదేశం అమలు సామర్థ్యాన్ని సమూలంగా పెంచాలని నిర్ణయించింది. ఈ అంశంలో సీబీసీ ముందంజలో ఉండి, వివిధ మంత్రిత్వ శాఖల పరిధిలోని విభాగాల కోసం సామర్థ్యాలను పెంపొందించే ప్రణాళికలను రూపొందించి, అమలు చేయడానికి కృషి చేస్తోంది. దీనికోసం సీబీసీ సమగ్రమైన, ముందు చూపుతో కూడిన వ్యూహాలను అభివృద్ధి చేయడానికి ప్రముఖ సంస్థలతో వ్యూహాత్మక జ్ఞాన భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకుంటోంది. ఈ నాలెడ్జ్ పార్టనర్ షిప్ కింద, కేఎస్ పీపీ భారతదేశం నుంచి పాలనా విధానాలు, ప్రపంచ ఉత్తమ అభ్యాసాలను మిళితం చేసే భారతదేశ కేంద్రీకృత కేస్ స్టడీస్, నిజ-సమయ విధాన అనుకరణలతో (రియల్ టైమ్ పాలసీ సిమ్యులేషన్) సహా వాటికి అనుగుణమైన అభ్యాస వనరులను అందిస్తుంది. ప్రవర్తనా నైపుణ్యాల శిక్షణతో పాటు నైతిక నిర్ణయాధికారం, నాయకత్వం, డిజిటల్ పాలనతో పాటు యోగ్యత-ఆధారిత మాడ్యూల్స్ పై దృష్టి సారిస్తూ అధునాతన శిక్షణా కార్యక్రమాలను అభివృద్ధి చేస్తుంది. సమగ్ర అవసరాల విశ్లేషణలను కూడా కేఎస్ పీపీ నిర్వహించడంతో పాటు, ప్రభుత్వ పనితీరు లక్ష్యాలతో శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి పాత్ర-ఆధారిత యోగ్యత పటాలు, అంతరాల విశ్లేషణ సాధనాలను కూడా సృష్టిస్తుంది. చొరవ, ప్రభావాన్ని అంచనా వేయడానికి, విధాన ఆవిష్కరణ ప్రయోగాలను చేయడానికి, డేటా ఆధారిత అంతర్దృష్టులను రూపొందించడానికి ఈ సహకారం, శిక్షణకు ముందు, ఆ తరువాత అంచనాలను కలిగి ఉంటుంది. అంతేకాక, ప్రభుత్వ అధికారుల కోసం ఆన్‌లైన్, హైబ్రిడ్ కోర్సులను రూపొందించడానికి, దాని డిజిటల్ మౌలిక సదుపాయాల రూపకల్పనలను కేఎస్ పీపీ చేస్తుంది. అందుబాటులోని, ప్రభావవంతమైన అభ్యాస పరిష్కారాలను కూడా నిర్ధారిస్తుంది. కేఎస్ పీపీ, సీబీసీ మధ్య ఈ భాగస్వామ్యం, కేంద్ర ప్రభుత్వ పాలనలో విప్లవాత్మక మార్పులకు, భారతదేశ పౌర సేవల సామర్థ్యాన్ని పెంపొందించడానికి భాగస్వామ్య నిబద్ధతకు ప్రతీక. పబ్లిక్ పాలసీ ఎడ్యుకేషన్‌లో కేఎస్ పీపీ నైపుణ్యాన్ని, సామర్థ్య నిర్మాణానికి బలమైన విధానాలు రూపొందించడానికి సీబీసీ మిషన్‌ను ఉపయోగించడం ద్వారా సహకారం, ప్రభావవంతమైన, స్థిరమైన ఫలితాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.



కార్మికుల ఐక్య పోరాటాలతోనే విజయాలు

- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ
- కిర్బీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే రాజయ్య.

నవతెలంగాణ -పటాన్‌చెరు

కార్మికులు ఐక్య పోరాటాలతో విజయాలు సాధించుకోవాలని కిర్బీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే రాజయ్య కార్మికులకు సూచించారు. గురువారం మండలంలోని పాశం మైలారం పారిశ్రామిక వాడలో గల కిర్బీ పరిశ్రమలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రాజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సంవత్సరంలో కార్మికులు అందరం ఐక్యంగా ఉండి పోరాడి విజయాలు సాధించాలని ఆశించారు. ఐక్యంగా ఉంటేనే ఏదైనా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ వీఎస్ రాజు, నాగప్రసాద్, తలారి శ్రీనివాస్, మల్లేష్, మహేశ్వర్ రెడ్డి, జైపాల్, శంకర్, రాములు, వెంకట్, విట్టల్ బిలాల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



బొందల గడ్డను కబ్జా చేసిన నాయకుడు?

సోషల్ మీడియాలో వైరల్



నవతెలంగాణ-కౌడిపల్లి

వ్యవసాయ భూములు అయిపోయాయి. ప్రస్తుతం బొందల గడ్డను కబ్జా చేస్తున్న నాయకులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వైనం. గురువారం కౌడిపల్లి మండల కేంద్రం లోని కౌడిపల్లి వెల్మకన్నె రోడ్డు పక్కన ఎలుక చెరువు కట్టకు ఇరువైపులా ఒక పట్టా భూమి ఆరు ఎకరాల 12 గుంటలు ఉండగా ఒక నాయకుడు గత కొన్ని రోజుల క్రితం భూమిని కొనుగోలు చేశారు. ప్రస్తుతం భూమి తక్కువ వస్తుందనే పేరుతో ఏకంగా గత ఒక 50 సంవత్సరాల క్రితం నుంచి బొందల గడ్డగా పేరు ఉన్న భూమిలో హిటాచి, టిప్పర్ లారీలతో కూకట్‌పల్లి బట్టమ్మ దగ్గర నుంచి ఎలుక చెరువు బొందల గడ్డ వరకు గత కొన్ని రోజులుగా మట్టితో చదును చేస్తుండగా గ్రామానికి చెందిన కొంతమంది రైతులు గతంలో మా నాన్న, తాత, అమ్మలను ఇక్కడే బొంద పెట్టామని అక్కడున్న వారికి చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ ఆంజనేయులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ఘటనకు సంబంధించిన వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. ఇప్పటికైనా న్యాయం చేయాలంటూ కౌడిపల్లి గ్రామానికి చెందిన రైతులు కోరుతున్నారు.

ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తాం

- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి
- కార్యకర్తల సమీక్ష సమావేశంలో మంత్రి పొన్నం

నవతెలంగాణ-కోహెడ

ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని లక్ష్మిగార్డెన్స్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా చూడాలన్నారు. రైతులకు ఇప్పటికే రూ.30 వేల కోట్ల వ్యవసాయం రైతు సంక్షేమం కోసం కేటాయించానని, కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటామని రైతులు ఆదాయం వచ్చే పంటలు వేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారన్నారు. హుస్నాబాద్, కోహెడ, సైదాపూర్ మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రానున్నారని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసిందని, రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి తెచ్చింది ఏమి లేదన్నారు. ఇప్పటికే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామన్నారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్ అమలు చేస్తూ 90 శాతం ప్రజలకు లబ్ధి జరుగుతుందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందన్నారు. సింగరాయ జాతరలోపు రోడ్ల మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గమంటే గౌరవం పెరిగిందన్నారు. మండలంలో 20 వేల 172 మెట్రిక్ టన్నుల వరిధాన్యం సేకరించామని, సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. కోహెడలో కృషి విజ్ఞాన కేంద్రం మంజూరయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్షా ఉద్యోగుల శాంతి ర్యాలీ



నవతెలంగాణ-సిద్ధిపేట

విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులర్ సాధనకై తలపెట్టిన 24 వ రోజు సమ్మె కార్యక్రమంలో భాగంగా గురువారం సిద్దిపేట జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులందరు స్థానిక ముస్తాబాద్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా ఓల్డ్ బస్టాండ్ వరకు శాంతి ర్యాలీని చేపట్టారు. ప్రభుత్వానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ, తమ సమస్యల పరిష్కరించాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె మొదలుపెట్టి 24 రోజులు గడుస్తున్నా కూడా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ రెగ్యులరైజేషన్ అనేది ఇంకా నెరవేరలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ కూడా విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయవలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు బాలకిషన్, సుధాకర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన శేరి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

బీఆర్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఎర్రవల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఎంఎల్‌సి శేరి సుభాష్ రెడ్డి గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆయన నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్ రావు, మైపాల్ రెడ్డి, యామి రెడ్డి, శ్రీను నాయక్ తదితరులున్నారు



నవతెలంగాణ
సంగారెడ్డి
2
శుక్రవారం | 03 జనవరి 2025 | www.navatelangana.com

శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల క్యాలెండరు ఆవిష్కరణ



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం ఆవిష్కరించారు. కేవిఆర్ పాఠశాల, శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరెస్పాండెంట్ కొత్వాల్ హరి కృష్ణ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయలతో కలిసి క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరాన్ని ఆనందంగా స్వీకరించాలని, 2025 ఏడాదిలో కొత్త ఆశలు, కొత్త ఆలోచనలతో అందరూ తలపెట్టే ప్రతీ పని విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర్‌ను కలిసిన విద్యుత్ అధికారులు



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర్ రాజనర్సింహను సంగారెడ్డి జిల్లా టిఎస్ఎస్ పిడిసిఎల్ ఎస్ఈ శ్రీనాథ్ ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం హైదరాబాదులోని మంత్రి నివాసానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. జిల్లాలోని డిఈలు కూడా ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఈలు శ్రీనివాసులు (జోగుపేట), సురేందర్ రెడ్డి (సంగారెడ్డి), భాస్కర్ (పటాన్చెరు) లు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు చైర్మెన్‌కు శుభాకాంక్షలు తెల్పిన జైపాల్ రెడ్డి



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అంజాతుల్లా హుసేనిని బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో మరెన్నో అభివృద్ధి పనులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ బషీర్, షేక్ గాలిబ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలా ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ గుప్తా అన్నారు. మినాజ్ ఫాతిమా నేతాజీ నగర్ అల్లీపూర్ రూ.60,000లు అఫ్రీన్ బేగం ఎస్బీహెచ్ కాలనీ అల్లీపూర్ రూ.52,000లు మహమ్మద్ ఇంతియాజ్, సుభాష్ గంజ్ రూ.18000లను ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదేశాల మేరకు గురువారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధికి చెందిన లబ్ధిదారులకు బిఆర్ఎస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ యాకూబ్, బండి మోహన్, తులసీదాస్ గుప్తా, శివప్ప ఎర్రోళ్ల, నసీర్, అప్పి రాజ్, ప్రవీణ్ చింటూ పాల్గొన్నారు.

సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న నరోత్తం



నవతెలంగాణ-జహీరాబాద్

ఝరాసంఘం మండల కేంద్రంలోని శ్రీ కేతకి సంఘమేశ్వర స్వామి వారిని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తంరెడ్డి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో వై.తరుణ్,మాజీ సర్పంచ్ శంకర్,నర్సింలు,ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

రేజింతల్ జాతర ఉత్సవాల్లో మాజీ ఎంపీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్ స్వయంభు సిద్ధి వినాయక ఆలయ 225వ జయంతి ఉత్సవాల్లో జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ పాల్గొని విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ జయంతి ఉత్సవాల సందర్భంగా మహ యజ్ఞశాల స్వామివారికి పుష్పార్చన కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ ఎంపీ బీబీ పాటిల్‌కు ముందుగా అర్చకులు గర్భగుడిలోకి ఘన స్వాగతం పలికారు. వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. శాలువాతో సన్మానించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ఓంకార్, మల్లేష్, గొల్ల భాస్కర్, తదితరులున్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మునిపల్లి

గురువారం టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండరును గురువారం పెద్దచెల్మెడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగభూషణం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మునేష్, జెడ్పిహెచ్ఎస్ పెద్దచెల్మెడ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే లింగంపల్లి, మగ్దుంపల్లి తాటిపల్లి, అంతారం, మేలాసంగం, లోనికలాన్, గార్లపల్లి పాఠశాలలో కూడా క్యాలెండర్ పంపిణీ చేయడం జరిగింది.

కొండాపూర్ పీహెచ్‌సీని సందర్శించిన ఎంసీహెచ్ రాష్ట్ర బృందం



నవతెలంగాణ-కొండాపూర్

మండల కేంద్రంలో ఉన్న పీహెచ్సీని మదర్ అండ్ చైల్డ్ హెల్త్ రాష్ట్ర ఆరోగ్య శాఖ బృందం డాక్టర్ పి.ఓ.డిర్. నాగనిర్మల, డి.ఐ.ఓ.డాక్టర్. శశాంక్ గురువారం సందర్శించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, మాతా శిశు సంరక్షణ, ప్రసవాలు, రోగుల పట్ల తగు శ్రద్ధ, చికిత్స, తదితర అంశాల్లో దవాఖాన పని తీరును రాష్ట్ర బృందం పరిశీలించారు. పిహెచ్‌సి వైద్య అధికారి అనుదీప్, స్పెషలాఫీసర్ అబ్దుల్ వాషి, సి.హెచ్, ఓ.లక్ష్మీనారాయణ, డాక్టర్.సుకీర్తన, సూపర్వైజర్ దీవెన కుమారి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఇతరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్

యువకులకు తీవ్రగాయాలు.



నవతెలంగాణ-చౌటకూర్

చౌటకూర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి 161పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. పూర్తి వివరాల్లోకెళ్తే రేగోడు మండలం గజ్వాడ గ్రామానికి చెందిన యువకులు యశ్వంత్ (26), ప్రశాంత్ (28)లు ద్విచక్ర వాహనంపై ఉదయం జోగిపేట నుండి సంగారెడ్డి వైపు బయలుదేరారు. సరాపల్లి ఫ్లైఓవర్ పైన ఆగి ఉన్న లారీని ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. పొగ మంచు ఉండడంతో రోడ్డుపై ఆగి ఉన్న లారీ కనిపించకపోవడంతో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు వివరించారు. ఈ ప్రమాదంలో యశ్వంత్ పరిస్థితి విషమంగా ఉండడంతో తీవ్రంగా గాయపడిన వారిని స్థానికంగా ఉన్న 108 అంబులెన్స్‌లో సంగారెడ్డి ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. మరొకరు ప్రశాంత్ పరిస్థితి నిలకడకగా ఉందని తెలిపారు. యశ్వంత్‌కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ హాస్పిటల్ తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద స్థలానికి పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ చేరుకొని గాయపడిన వారిని హాస్పిటల్ తరలించారు. దర్యాప్తు చేసి పూర్తి వివరాలు తెలియజేస్తామని ఎస్సై తెలిపారు.

ఖిజర్ యాఫై గోల్డ్ కప్‌కు ముస్తాబైన బాగారెడ్డి స్టేడియం

- జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జహీరాబాద్ పేరును చాటడమే తమ లక్ష్యం: ఖిజర్ యాఫై





నవతెలంగాణ-జహీరాబాద్

జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జహీరాబాద్ పేరును క్రికెట్ రంగంలో రాణించే విధంగా కృషి చేయడమే తమ లక్ష్యమని ఖిజర్ యాఫై గోల్డ్ కప్ నిర్వాహకులు ఖిజర్ యాఫై తెలిపారు. విన్నర్‌కు మొదటి బహుమతి రూ.6.11 లక్షల పైచిలుకు, రన్నర్‌కు రూ.3.55 లక్షల పైచిలుకు నగదును అందజేయనున్నట్లు తెలిపారు. జాతీయ అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో ఆడిన ఆటగాళ్లలో జహీరాబాద్‌లో ఆడించేందుకే ఇంత పెద్ద మొత్తంలో ప్రైజ్ మనీని పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ టోర్నమెంట్ నందు మొత్తం 16 టీంలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని తెలిపారు. క్రీడాకారులకు కావలసిన కనీస సౌకర్యాలను కూడా తామే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 3వ తేదిన నుంచి ఖిజర్ యాఫై గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నిలో స్టాండింగ్ కమిటీ అధ్యక్షులుగా పబ్బతి సంతోష్ కుమార్ గుప్త, ఉపాధ్యక్షులుగా పట్లోళ్ల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తట్టు నారాయణ, ఆహ్వాన కమిటీ అధ్యక్షులుగా పి. రాములు నేత, ప్రధాన కార్యదర్శులుగా మొహమ్మద్ జాంగిర్ ఖురేషి, కండెం నర్సింలు, కార్యదర్శిగా మోతీరాం రాథోడ్, ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా శాంతి నగర్, ఉమర్ అహేమద్ కోహీర్, వై. తులసిదాస్ గుప్తా , సభ్యులు జ్యోతి పండాల్, ఎంపిటిసి ఎన్. సంపత్ కుమార్, శివమూర్తి స్వామి, మొహమ్మద్ జుబేర్, టోర్నీ మీడియా ఇంచార్జ్ గా సయ్యద్ మహబూబ్ అలీలను నియమించినట్లు తెలిపారు.

వారం రోజులుగా ముస్తాబవుతున్న బాగా రెడ్డి స్టేడియం

టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించి బాగా రెడ్డి స్టేడియంలో వారం రోజులుగా నిర్వాహకులు ముస్తాబు చేశారు. స్టేడియంలో వివిధ రంగులతో హరివిల్లుగా మార్చి ప్రహరీ గోడను సైతం పూర్తిస్థాయిలో పెయింటింగ్ చేయించడంతో స్టేడియానికి కళ వచ్చింది. క్రీడాకారులకు ఏ విధమైన ఇబ్బందులు జరగకుండా స్టేడియంను పూర్తిస్థాయిలో మెరుగులు దిద్దినట్లు నిర్వాహక అధ్యక్షులు పబ్బతి సంతోష్ తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధిపై చర్చకు సిద్ధం

- రియల్ ఎస్టేట్ దందా భూ కబ్జాలు చేశారు
- ఎమ్మెల్యే పట్లోల్ల సంజీవరెడ్డి ఫైర్



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రూ.17 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉందని ఇప్పుడు, రూ.7.5 లక్షల కోట్లు అప్పు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సీఎం రిలీఫ్ ఫండ్ లాంటివన్నిటిలలో అవినీతి కూరుకుపోయిందని దాంట్లో కమిషన్లు దండుకున్నారని మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డిపై ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పట్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ భూపాల్ రెడ్డి తనపై అవాకులు చవాకులు మాట్లాడడం సరైంది కాదన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి రూ.11 లక్షలు కమిషన్ తీసుకొని పదవి ఇచ్చారన్నారు. రియల్ ఎస్టేట్ దందాలు భూకబ్జాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్‌దేనన్నారు. వీటి మీద చర్చకు తను సిద్ధంగా ఉన్నానని అన్నారు.. విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.. విద్య వ్యవస్థను బలపితం చేయడానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వాసర్లో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రూ. 200 కోట్లు మంజు చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక సదుపాయాల కోసం మూడు కోట్లు మంజూరు చేయడం జరిగిందని, స్కూళ్లలో స్కావెంజర్స్ స్వీపర్సు లేకపోవడంతో అశుభ్రంగా ఉండేది ఇప్పుడు అన్ని స్కూళ్లకు స్వీపర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ కేజీవీబీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం కలెక్టర్ చర్చతో రూ.50 లక్షలు రెసిడెన్షియల్ స్కూల్కు, కేజీవీబీకి 15 నుంచి 30 లక్షలు వరకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు.. ఐటిఐ కాలేజ్ మంజూరు కోసం ప్రయత్నం జరుగుతుందని అన్నారు.. డిగ్రీ కాలేజ్ ని పీజీ కాలేజ్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందన్నారు.. లైబ్రరీని 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్‌ను అందజేయడం జరిగిందన్నారు. అలాగే మండల కేంద్రాలలో లైబ్రరీలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానన్నారు. కొత్తగా మూడు పిహెచ్సి లను, తడకల్, వాసర్, బోరంచను ప్రపోజల్ చేయడం జరిగిందన్నారు. రోడ్ల అభివృద్ధికి మౌలిక సదుపాయాల గురించి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు.. ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి 50 కోట్లు ఇచ్చిన ప్రభుత్వం అదనంగా 30 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు ఎస్ఆర్ఈజీఎస్ 12 కోట్లు ఎస్డిఎఫ్ 10 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. నారాయణఖేడ్‌లో రింగ్ రోడ్డు ఏర్పాటు కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. రింగ్ రోడ్డు బదులు లింకు రోడ్లు వేస్తామన్నారు. సీఆర్ఆర్ గ్రాండ్స్‌తో లింక్ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీలకు టియుఎఫ్ఐడి సి కింద రూ.20 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదనంగా రూ.20 కోట్లు మున్సిపాలిటీలకు ఇస్తామన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఒక వంద రూ.50 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి మొదటి విడత 3500 మంజూరు చేస్తామన్నారు.. డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ పాటిల్, రమేష్ చౌహన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో నడుస్తున్న పాఠశాల మాణిక్ ప్రభు పాఠశాల

- ప్రశ్న అధ్యక్షులు కృష్ణారెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

మాణిక్ ప్రభు పాఠశాల సేవా దృక్పథంతో కొనసాగుతున్న పాఠశాల అని ట్రస్మా అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మాణిక్ ప్రభు మందిరంలో 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల క్యాలెండర్‌ని విడుదల చేశారు. జహీరాబాద్ ట్రస్మా అధ్యక్షులు కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 40 సంవత్సరాల నుంచి పాఠశాల ఎంతో అభివృద్ధి పథంలో నడవటంలో వెంకటయ్య కృషి ఎంతో ఉందని గుర్తు చేశారు. 1984వ సంవత్సరంలో 16 మంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాల దినదినాభివృద్ధి చెందుతూ సుమారుగా 500 మంది విద్యార్థులతో పట్టణంలో మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో మాణిక్ ప్రభు పాఠశాల ఎప్పుడు ముందుంటుందని అన్నారు. పాఠశాల వ్యవస్థాపకులు వెంకటయ్య మాట్లాడుతూ 1984వ సంవత్సరంలో వీధి ప్రజల సహకారంతో 16 మందితో ప్రారంభమైన పాఠశాల 40 సంవత్సరాలు పూర్తయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు వందలాదిమంది ప్రభుత్వ ఉద్యోగస్తులుగా, డాక్టర్లుగా, సినీ యాక్టర్లుగా మా పాఠశాల విద్యార్థులు ఉండడం ఎంతో సంతోషమన్నారు . మాణిక్ ప్రభు పాఠశాల స్థాయిని గుర్తించి కీర్తిశేషులు ఎంపల్లి ఈరన్న ఈ పాఠశాలకు ఒక ఎకరం స్థలం విరాళంగా ఇవ్వడం జరిగిన్నారు అలాగే వీధి ప్రజల సహకారం ఉందని, వారికి మా పాఠశాల యజమాన్యం ప్రత్యేకంగా రుణపడి ఉంటుందన్నారు. 40 సంవత్సరాలు పూర్తి చేసుకొనుటకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సందర్భంగా పాఠశాల క్యాలెండర్‌ను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, బెండి రాచప్ప, నాగన్న పంతులు, రిటైర్డ్ టీచర్ కౌలాస్ మహాదేవ్, పాఠశాల అధ్యక్షులు ఎంపల్లి మల్లికార్జున్ పాఠశాల కార్యదర్శి కొత్త కాపు సుభాష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం శివశంకర్, మధు, అరుణ, కల్పన, నాగలక్ష్మి, అనిత, సువర్ణ, సోని, మాణిక్యమ్మ, సుధా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది దాటినా వీడని పొగ మంచు

- దారి కనిపించక వాహనదారులకు ఇబ్బందులు

నవతెలంగాణ-వట్ పల్లి

పొగ మంచు 8 దాటిన వీడకపోవడంతో రోడ్డుపై వాహనాలను తోలుతున్న డ్రైవర్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పొగమంచు వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొక తప్పడం లేదు. వారం రోజుల నుంచి పొగ మంచు రోడ్లను కప్పేస్తుండడంతో తెల్లవారుజాము నుంచి వాహనదారులు రోడ్డుమీద ప్రయాణించాలంటే దారి కనిపించకుండా దట్టంగా ఉంటుండడంతో కొందరు వాహనదారులు సూర్యుడు ఉదయించే వరకు వాహనాలను బయటకు తీయడం లేదు. దట్టమైన పొగ మంచు వాహనాలను తోలెందుకు అడ్డుగా వస్తుండడంతో చిమ్మ చీకట్లలో రాత్రుల లో మాదిరిగానే ఉదయం 8 గంటల ప్రాంతంలో లైట్లు వేసుకొని ప్రయాణించాల్సి వస్తుంది. సంగారెడ్డి నుంచి 6 గంటలకు బయలుదేరి బస్సు జోగిపేట మీదిగా వట్‌పల్లికి ఎనిమిది గంటలకు చేరుకున్నప్పటికీ లైట్లు వేసుకుని వచ్చింది. నారాయణఖేడ్ నుండి వయా సింగూర్ వట్‌పల్లి మీదుగా కొనసాగుతున్న బస్సు లైట్లు వేసుకొని వెళ్లాల్సి వసుంది. ఇంత దట్టమైన పొగ మంచు 8 దాటినా వీడకపోవడమేమిటని, ఇదేమి కాల మని హెూటళ్ల వద్ద అక్కడక్కడ మంటలు కాచుకుంటున్న వ్యక్తులు చర్చించుకుంటున్నారు. కనీసం 10 మీటర్ల దూరంలో ఉన్న వ్యక్తులు వాహనాలు కనిపించడం లేదన్నారు. పొగ మంచు మిర్చికి టమటా పూతలకు నష్టము తెచ్చి పెడుతుందని మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు.



నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగం



నవతెలంగాణ-కల్హేర్

అనారోగ్యాలకు గురై ఆసుపత్రి లో చికిత్సలు పొందుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం ఆయన నిజాంపేట మండలంలోని బాచేపల్లి గ్రామానికి చెందిన సాలె సాయిలు బేగరి సుశీల, చిలుముల లక్ష్మణ్ రవి గౌడ్, మాణిక్ నాయక్‌లకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ అనారోగ్యాలకు గురై ఆసుపత్రిలో చికిత్సలు పొంది కోలుకున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతగానో ఉపయోగప డుతుందన్నారు. అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఎమ్మెల్యే సూచిం చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ డైరెక్ట ర్ విజయ దుర్గా రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, బాబానాయక్, కృష్ణ, లబ్ధిదారులు, తదితరులు , పాల్గొన్నారు.

భీమా, కోరేగావ్‌ల స్ఫూర్తితో పోరాటం

- రాజ్యాంగాన్ని గెలిపిద్దాం... మనువాదాన్ని ఓడిద్దాం
- సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పోరాడుదాం
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మానిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

భీమా, కోరేగావ్ యుద్ధ వీరుల విజయోత్సవ దినం సందర్భంగా సంగారెడ్డిలోని డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ భవన్ లో అంబెడ్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి అరవీరులకు నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్, సీనియర్ దళిత నాయకులు నాగయ్య సీనియర్ న్యాయవాది అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి.రామారావు లు మాట్లాడుతూ, 1818 సంవత్సరంలో మహారాష్ట్ర భీమా నది పరివాహక ప్రాంతం కోరేగావ్ గ్రామ వద్ద పీష్వా బాజీరావు బ్రాహ్మణ రాజు ఆధిపత్యానికి అణిచివేతకు వ్యతిరేకంగా ఆత్మగౌరం కోసం జరిగిన యుద్ధం భీమా కోరేగావ్ అని అన్నారు. 500 మంది మహర్ దళితుల సైన్యం 28వేల మంది పీష్వా బాజీరావు రాజు సైన్యంకు జరిగిన యుద్ధంలో పీష్వా సైన్యంను ఓడించి మాహర్ దళితుల సైన్యం గెలిచిందని అన్నారు. భీమా కోరేగావ్ మహర్ స్ఫూర్తితో మనువాదాన్ని ఓడించాలని రాజ్యాంగా న్ని గెలిపించాలన్నారు. సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా పోరాడుదామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్, కేవీపీఎస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ బి.ప్రవీణ్, దాసు జిల్లా కమిటీ సభ్యులు దత్తు, యువ న్యాయవాది, బేలూరి, సురేష్, నాయకులు శ్రీనివాస్, శ్రీకాంత్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

రేజింతల్‌లో వైభవంగా సిద్ధి వినాయక జాతర ఉత్సవాలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్‌లో స్వయంభుగా వెలసిన ఆలయం ప్రసిద్ధిగాంచిన రెండవ శైవ క్షేత్రం భక్తులకు కోరిన కోరికలు తీర్చే సిద్ధి వినాయకుడు భగవంతుడి కృప అనుగ్రహం భక్తులకు కలగాలని గురువారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. సిద్ధి వినాయక ఆలయం 225 వ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి వివిధ రాష్ట్రాల నుంచి, సంగారెడ్డి, హైదరాబాద్, బీదర్, నారాయణఖేడ్, పట్టణాల భక్తులు ప్రజలు భగవంతుడిని గురువారం దర్శించుకున్నారు. మహా యాగశా లలు 60 యజ్ఞ గుండా ల్లో వందల సంఖ్యలో కుటుంబ దంపతులు ప్రత్యేక యజ్ఞ హెూమ పూజలు చేపట్టారు. మూడు గంటలపాటు శత చండీయాగం, స్వామి వారికి పుష్పార్చణ, మహా మంగళ హారతి సమర్పించి భక్తి మార్గంలో జాతర ఉత్సవాలు నిర్వహించా రు. జాతరకు వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగ ణమంతా కిక్కిరిచ్చిపోయింది. భక్తుల కు ఏలాం టి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా ఎప్పటికప్పుడు పటిష్ఠ భద్రతను హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ పర్యవేక్షణ చేస్తున్నారు

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-కొండాపూర్

నూతన సంవత్సరం సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు కొండాపూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎం.విట్టల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డిలు గురువారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అధికారులు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ-సంగారెడ్డి

నూతన సంవత్సరం 2025 లో జిల్లా అధికారులు, ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి కలెక్టర్ వద్దకు వచ్చిన అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గత సంవత్సరం కంటే అధికారులు మెరుగ్గా పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తెచ్చేలా అధికారులు పనిచేయాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా స్థాయి వివిధ శాఖ ల అధికారులు, ఆర్డీవోలు, తాసిల్దారులు, టి ఎన్ జి ఓ నాయకులు, ఉన్నారు.

ఘనంగా భేల్ దినోత్సవం



నవతెలంగాణ-రామచంద్రాపురం

భేల్ పరిశ్రమ దినోత్సవాన్ని రామచంద్రాపురంలోని భేల్ కంపెనీలో గురువారం ఘనంగా నిర్వహించారు. కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కేబీ రాజా, శ్రీనివాసరావులు కలిసి భేల్ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భేల్ పరిశ్రమ అభివృద్ధికి కంపెనీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలన్నారు. భేల్ పరిశ్రమ నాణ్యతకు పెట్టింది పేరని, ఆర్డర్లను సకాలంలో పూర్తి చేసేందుకు ఉద్యోగస్తులందరూ సహకరించాలని కోరారు. అనంతరం అందరూ భేల్ గీతం ఆలపించి ఉద్యోగస్తుల చేత అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు డిఆర్‌ఓలు, సీనియర్ అధికారులు, వివిధ యూనియన్లు మరియు సంఘాల ప్రతినిధులు, కార్మికులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

స్మశానవాటిక గొడవ శాంతియుతంగా పరిష్కారం



నవతెలంగాణ-న్యాల్‌కల్: రేజింతల్ గ్రామంలో హిందు స్మశాన వాటిక బొందలు నేలమట్టం కావ డం పట్ల తలెత్తిన సమస్య ఎట్టకేలకు గురువారం శాంతియుతంగా పరిష్కా రమైంది. స్మశాన వాటిక సమస్యను గ్రామస్తుల సమక్షంలో శాంతియుత మార్గంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, సర్వేయర్ లాల్ సింగ్ పోలీస్ అధికారులతో కలిసి పరిష్కరించారు. సర్వే నం.1లో సర్వే జరిపి సమస్యను శాంతియుతంగా సామరస్యంగా పరిష్కరించామని తహశీల్దార్ భూపాల్ తెలిపారు.

పోలీసులకు ప్రజలందరూ సహకరించాలి



- జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కానుగు రాజశేఖర్
- ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన కానుగురాజశేఖర్, తదితరులు

నవతెలంగాణ-మెదక్

పోలీసులు సైతం మనుషులేనని ప్రజలందరూ సహకరించాలని, జిల్లాలోని పోలీసులందరూ ఎట్టి పరిస్థితుల్లో ధైర్యం కోల్పోవద్దని రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కానుగు రాజశేఖర్ కోరారు గురువారం. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలీసుల ఆత్మహత్యలు తనని ఎంతో కలచివేసిందని తెలిపారు. ప్రతి మనిషికి ఉద్యోగ జీవితంలో సమస్యలు అనేకం ఉంటాయని, సమస్యలకు భయపడి ఆత్మహత్యలు చేసుకోవడం మూలంగా కుటుంబం రోడ్డు పాలు చేయడం అవుతుందని ఆయన తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని వాటి పరిష్కారం కోసం ఉన్నత అధికారులను కలిసి విన్నవించుకోవాలని తెలిపారు. ఆ దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. అవసరమైతే తన దృష్టికి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, పోచయ్య, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. పోలీసుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

పద్మశాలీల ఐక్యతకు మరింత కృషి చేయాలి

- పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్

నవతెలంగాణ-శివ్వంపేట



రాష్ట్రంలో ఉన్న పద్మశాలీల ఐక్యతకు మరింత కృషి చేయాలని పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ అన్నారు. మండలంలోని దంతాన్ పల్లి గ్రామంలో పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పద్మశాలీల హక్కుల సాధనకు అహర్నిశలు పాటు పడతామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సామల వెంకటేశం, గౌరవ అధ్యక్షులు వేముల బాల్ రాజ్, జిల్లా అధ్యక్షులు మేకల జయరాములు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేత



నవతెలంగాణ-కౌడిపల్లి

నిరుపేద ప్రజలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ సర్పంచ్ ఎల్లం అందజేశారు. గురువారం మండల పరిధిలోని నాగ్‌సాన్ పల్లి గ్రామానికి చెందిన పామ్ ఆంజనేయులు అనారోగ్యంతో కార్పోరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆయన సీఎంఆర్ఎఫ్ కోసం సునీత లక్ష్మారెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకున్నారు. రూ.28,500లు సీఎంఆర్ఎఫ్ చెక్కు రావడంతో ఆయన ఇంటి వద్దకు వెళ్లి చెక్కును మాజీ సర్పంచ్ ఎల్లం, ఉప సర్పంచ్‌లు నరహరి, శేఖర్, మాజీ వార్డ్ మెంబర్, బిక్షపతి అందజేశారు.

పోయిలో పెట్రోల్ పోయడంతో చెలరేగిన మంటలు

- బాలుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ -వెల్దుర్తి



పోయిలో పెట్రోల్ పోయడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగి బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధి శంషా రెడ్డి పల్లి తండాలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. గురువారం తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి శంషా రెడ్డి పల్లి తండాకు చెందిన సునావత్ పోత్య కుమారుడు సునావత్ సంజీవ్ (14) ఇంటి ముందు ఏర్పాటు చేసుకున్న కట్టెల పొయ్యి మండడం లేదంటూ బైక్ నుండి పెట్రోల్ తీసి పోయి మంట పెట్టడానికి పోయిలో పెట్రోల్ పోయగానే అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడి పక్కనే ఉన్న సునావత్ సంజీవ్ గొంతు, ఛాతి, చేతులు కాలి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ విషయం ఇరుగుపొరుగువారు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది బాలుడికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు. చలికాలంలో మంటలతో జాగ్రత్తగా ఉండాలని పలువురు అంటున్నారు.

మనస్థాపంతో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

పెట్రోల్ దొంగతనం చేసిన వ్యక్తిపై పంచాయతీ చేస్తారనే భయంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది హవేలీ ఘనపూర్ ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని లింగసానిపల్లి గ్రామానికి చెందిన బండారి సుంకిల్ (49) ఉరి వేసుకుని మృతి చెందాడు. గత నెల 31న గ్రామంలో బైకు నుంచి పెట్రోల్ చోరీ చేస్తుండగా గ్రామస్తులు పట్టుకున్నారు. గురువారం పంచాయతీ చేద్దామని గ్రామస్తులు సుంకిల్‌కు చెప్పి విడిచిపెట్టారు. ఈ క్రమంలో మనస్థాపానికి గురైన సుంకిల్ గురువారం ఇంట్లో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

ట్రాలీ ఆటో బోల్తా కూలీలకు గాయాలు

- చిన్నగొట్టిముక్కుల వద్ద టాటా ఎస్ ట్రాలీ ఆటో బోల్తా
- గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు.



నవతెలంగాణ-శివ్వంపేట

ట్రాలీ ఆటో బోల్తా పడి ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలం లోని చిన్నగొట్టిముక్కుల శివారులో గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుం ది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడిదల మండలం లక్ష్మాపూర్ శివారులో గత కొన్నిరోజులుగా పలు మండలాలకు చెందిన పేద కుటుంబాలకు చెందిన వారంతా కస్టోడియన్ భూములు పొదలు తొలగిస్తుండగా విషయం తెలుసుకున్న చిన్నగొట్టిముక్కులకు చెందిన పలువురు పేద కుటుంబాలకు చెందిన మహిళలు కస్టోడియన్ భూములు చదును కోసం లక్ష్మాపూర్ గ్రామానికి వెళ్లారు. అక్కడ గుమ్మడిదల పోలీసులు పలువురిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించగా గమనించిన మహిళా కూలీలు టాటా ఎస్ ట్రాలీ ఆటోలో గుమ్మడిదల పోలీస్ స్టేషన్ ముందు ధర్నాలో పాల్గొనడానికి తరలివెళ్లారు. ఈ క్రమంలో చిన్నగొట్టిముక్కుల శివారులో టిక్యా దేవమ్మ గూడ గ్రామపంచాయతీ సమీపంలో ప్రమాదవశాత్తు చెట్టుకు ట్రాలీ ఆటో ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలందరు ఆటోలో నుంచి కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న శివ్వంపేట పోలీసులు చికిత్స నిమిత్తం గాయపడిన వారిని శివ్వంపేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

క్షతగాత్రులను పరామర్శించిన నాయకులు

టాటా ఎస్ ఆటోలో ప్రయాణిస్తూ చిన్నగొట్టిముక్కుల వద్ద ఆటో బోల్తా పడి తీవ్రంగా గాయపడిన వారిని శివ్వంపేట సాయిరాం ఆసుపత్రిలో చేర్పించారు. గాయపడి చికిత్స పొంతుతున్న వారిని నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తలు పరామర్శించి ఓదార్చారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

పీఆర్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి మురళీ మోహన్ ఆధ్వర్యంలో పిఆర్టీయు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయ మిత్రులకి నార్సింగి మండల శాఖ పక్షాన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పిఆర్టీయు నూతన క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మండల అధ్యక్షుడు గడ్డం అశోక్, ప్రధాన కార్యదర్శి రాజులతో పాటు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ప్రసాద్, మండల అసోసియేట్ అధ్యక్షుడు లింగం, పూర్ణ చందర్, పీఆర్టీయు సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ శర్మ వెంకటేష్, సంతోష్, దీప, పల్లవి, పుష్ప లత, స్వామి, లత, మాధవి, భాస్కర్, రమేష్ లు పాల్గొన్నారు

వచ్చే విద్యా సంవత్సరం నుంచి జోగిపేటలో నవోదయ తరగతులు

- జోగిపేటలో పాఠశాల పరిశీలన
- జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-జోగిపేట

వచ్చే విద్యా సంవత్సరం నుంచి జోగిపేటలో నవోదయ పాఠశాల తరగతులు నిర్వహిస్తామని సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం తరగతుల నిర్వహణ కోసం జోగిపేట ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించి వదిలిపెట్టిన భవన తరగతి గదులను, వంటశాల, బాత్రూమ్స్ ఇతర సౌకర్యాలు అనువుగా ఉన్నాయా లేదా అని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంగారెడ్డి జిల్లాకు నవోదయ పాఠశాలను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పుల్కల్ మండలం బస్వాపూరు గ్రామ శివారులో 30 ఎకరాలలో నవోదయ పాఠశాల నిర్మాణ పనులు జరగనున్నాయని ఆయన తెలిపారు. పర్మినెంట్ భవన నిర్మాణం పూర్తయ్యే వరకు జోగిపేటలో తరగతులు నిర్వహిస్తామన్నారు. ఇక్కడ వసతులపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. నవోదయ పాఠశాలకు కావలసిన అన్ని వసతులు తాత్కాలికంగా కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపుతామని ఆయన తెలిపారు. ఆయన వెంట జిల్లా పీఆర్టియు అధ్యక్షులు ఆకుల మానయ్య, సిఎంఓ వెంకటేశం, ఏఎంఓ అనురాధ, మండల విద్యాధికారి బండి కృష్ణ, కాంప్లెక్స్ హెచ్ఎం నరేష్, ప్రాథమికొన్నత హెచ్ఎం వీరేశం తదితరులు ఉన్నారు.

6న తుది ఓటర్ జాబితా

- ఓటర్ నమోదు అధికారి దేవుజా



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఈనెల 6న తుది ఓటరు జాబితా వెలువడనున్నట్లు ఓటర్ నమోదు అధికారి దేవుజా పేర్కొన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఎస్ ఆర్ -2025) కు సంబంధించి గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఓటర్ నమోదు అధికారి దేవుజ మాట్లాడుతూ బూతు లెవల్ సహాయకులను నియమించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో 422 పోలింగ్ బూతులకుగాను 4,19,496 మంది ఓటర్లు ఉన్నారన్నారు. (ఎమ్మెల్సీ -2025) ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపాధ్యాయుల నియోజకవర్గ ఓటర్లకు సంబంధించి తుది ఓటరు జాబితా గత నెల 30న పబ్లికేషన్ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా నమోదు చేసుకోదలచిన వారు చేసుకోవచ్చన్నారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయుల పటాన్‌చెరు మండలంలో 86 మంది టీచర్లు 1363 మంది పట్టభద్రులు ఇదివరకే నమోదు చేసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓటరు నమోదు అధికారి దేవుజ తహసీల్దార్ రంగారావు, ఎలక్షన్ డిటి సంతోష్ కుమార్ రాజకీయ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కురి నరసింహారెడ్డి, బిజెపి పార్టీ నాయకులు శివకుమార్, సిపిఎం పార్టీ నాయకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పద్మశాలీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పద్మశాలీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను, మహిళ విభాగం క్యాలెండర్‌ను సంగారెడ్డి రాజంపేటలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పద్మశాలి అధ్యక్షులు మురళీ, మహిళా విభాగం అధ్యక్షురాలు రూప హాజరయ్యారు. అనంతరం జిల్లా ప్రాంత పద్మశాలి నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికలలో తన విజయానికి కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి సంఘం నేతల సమస్యలను కొట్లాడైన సాధించుకుందాం మీరందరూ తనకు సహకరించాలన్నారు.. కలిసి ఉంటే నిలిచి ఉంటాం, విడిపోతే పడిపోతాం, అనే నానుడిని దృష్టిలో ఉంచుకొని ముందడుగు వేయాలన్నారు. మీకు అండగా తానుంటానని, పద్మశాలీల లిసమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నేతలు మహిళలు పాల్గొన్నారు.

అరవింద్ కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణా-కొండాపూర్

ఆకస్మాత్తుగా మరణించిన ఎం.అరవింద్ కుమార్ కుటుంబాన్ని సంగారెడ్డి జిల్లా టీజీటీఏ, టీజీటీఆర్ఏ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్మెంట్లో జూనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న ఎం.అరవింద్ కుమార్ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. సంగారెడ్డి జిల్లా శాఖ తరపు నుంచి రూ.15,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఏ ఒక్క రెవెన్యూ ఉద్యోగికి ఇబ్బంది కలిగినా వారిని ఆదుకోవడానేందుకు తాము ముందుంటామని ధైర్యాన్ని కల్పించారు. మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు రాధా, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హసీనా, నజీమ్ ఖాన్. రాష్ట్ర నాయకులు హేమంత్, ప్రవీణ్ కోశాధికారి లింగశేఖర్, సంఘం నాయకులు శివకృష్ణ, సతీష్,అనురుద్, విజయలక్ష్మి, శీను రాజు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం పనుల పరిశీలన



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని 3వ వార్డు, 2వ వార్డులో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రైనేజీ కాలువల, సీసీ రోడ్డు నిర్మాణంలో క్వాలిటీ మెయింటెయిన్ చేయాలని నాణ్యతలో ఏలాంటి లోపం ఉండొద్దని, నాణ్యమైన సిమెంట్ , ఇసుకను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షెట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, రాజేష్ చౌహాన్, మాజిద్, హనుమండ్లు, కౌన్సిలర్లు, వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, శ్రీనివాస్ రెడ్డి ఎస్ఐఎస్యు, శ్రీకాంత్, శంకర్ నాయక్, సల్ల ఒద్దీన్, కిషన్ నాయక్, జమున్సిపల్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ని కలిసిన అఖిల్

నవతెలంగాణ-సంగారెడ్డి



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను బీఆర్ ఎస్వి జిల్లా నాయకులు అఖిల్. మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, ప్రజల పక్షాన నిలబడాలని వారు సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చైతన్య, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ అంబేద్కర్ సేవ సమితి క్యాలెండర్‌ను జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, ఆర్వో వరప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, సేవా సమితి నాయకులు జల్ల సురేష్, గంట్టా సురేష్, మన్నె యాదగిరి, వెంకటేశ్వర్లు, వనపర్తి జిల్లా అధ్యక్షులు అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం కొండాపూర్ గ్రామంలో పాలేటి చంద్రయ్య భార్య మరణించిన విషయం తెలుసు కున్న బీఆర్ఎస్ మెదక్ జిల్లా సీనియర్ నాయకులు రంగయ్య, రాజిరెడ్డి గురువారం పరామర్శించి, పార్థివదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందచేశారు. కుటుంబానికి నేనున్నానంటూ భరోసా కల్పించారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పాపన్నపేట

పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ 2025ను పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పంతులు రాజు, సురేష్, పత్రిక సంపాదకుడు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణమూర్తి, సిహెచ్ వెంకటేశం, అంజా గౌడ్, కృష్ణ కాంత్, ప్రవీణ్, వేణుగోపాల్ రెడ్డి, యాదయ్య, మునావత్ రజిత, పద్మ, మహేష్, అంజనాచారి, సతీష్, మల్లయ్య సంతోష్, సిద్ది రాములు, నాగేశ్వర్, జనార్దన్, మేషు్య, మోహన్ రావు, రియాజ్, విశ్వనాథ్ పాల్గొన్నారు.



ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి



నవతెలంగాణ-మెదక్

కాంగ్రెస్ పార్టీ వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చే యాలని మెదక్ మున్సిప ల్ మాజీ వైస్ చైర్మెన్ మల్లికార్జున గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతుబంధు ప్రభుత్వం అందరికీ ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు సెక్రటరీ జనరల్ గడ్డమిది కిష్టగౌడ్.. కౌన్సిల్ సభ్యులు బిమరి కిషోర్ వంజారి జయరాజ్ సులోచనా ప్రబూరెడ్డి ఆర్కె శ్రీనివాస్ కసాపురం మదు యువ నాయకులు ఎంబీపూర్ మహేష్ యాదవ్ కసాపురం కిరణ్ రంజిత్ నాయక్ చెదల అరుణ్ తరుణ్ లడ్డా పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన మామిళ్ళ ఆంజనేయులు



నవతెలంగాణ-మెదక్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను హైదరాబాదులోని ఆమె నివాసంలో కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధును ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ జనరల్ సెక్రెటరీ గడ్డంని కృష్ణ గౌడ్, వంజలి జయరాజ్ కౌన్సిల్ సభ్యులు భీమరి కిషోర్, కాసాపురం మధు ఎంబిపూర్ మహేష్ యాదవ్య కసాపురం కిరణ్ చదల అరుణాతరుణ్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈఓ




నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో డీఈఓ డాక్టర్ రాధా కిషన్ తపస్ క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ రాధా కిషన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చడంలో కీలక పాత్ర వహించాలన్నారు. జిల్లా పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి ప్రయత్నం చేయాలని, ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులలో విద్యార్థుల సందేహాలను తీర్చుతు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల విద్యాధికారి నీరజ, తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేశ్ , తంగెళ్లపల్లి కృష్ణమూర్తి, తపస్ జిల్లా నాయకులు దేశపతి కృష్ణమూర్తి, బాల్ శెట్టి రేఖ, ప్రభాకర్, రంగారెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, భద్రయ్య, అమరేశ్వరి, శారద, భవాని, ఉమామహేశ్వరి, రజిని దాస్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి

నవతెలంగాణ-పాపన్నపేట



ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొడ్చన్ పల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు గ్రామానికి చెందిన బుట్ట జీవయ్య (63) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం గ్రామ శివారులోని మంజీరా నది ఒడ్డున ఉన్న పొలం వద్ద నీరు పెట్టేందుకు వెళ్లాడు. నీళ్లు పెట్టేందుకు మోటారు ఆన్ చేయగా పని చేయకపోవడంతో నదిలోకి దిగి ప్రమాదవశాత్తు నీట మునిగి ఊపిరాడక మృతి చెందాడు. సమీప పొలాల వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని స్థానికుల సాయంతో మృతదేహాన్ని బయటకు తీసారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. భార్య కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దాడి చేసిన వ్యక్తికి ఏడాది జైలు శిక్ష

మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



గొర్రెల కాపరిపై అకారణంగా దాడి చేసిన వ్యక్తికి న్యాయమూర్తి రుబినా ఫాతిమా ఏడాది జైలు శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మూసాయిపేట గ్రామానికి చెందిన సాయిల్ అనే వ్యక్తి తన తండ్రితో కలిసిగొర్రెలను మేపుతుండగా, అదే మండలం జంబి కుంట గ్రామ శివారులోకి వెళ్లడంతో జమ్మికుంట గ్రామానికి చెందిన గాంధారి పల సంగమేశ్వర్ తన స్నేహితులతో కలిసి గడ్డపారలు, కర్రలతో తీవ్రంగా దాడి గాయపరిచారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. పూర్తి సాక్ష్యాలను పరిశీలించిన సెషన్స్ జడ్జి రుబినా ఫాతిమా నిందితుడు సంగమేశ్వర్‌కు ఏడాదిపాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడు గాంధారి పల్లి సంగమేశ్వరకు జైలు శిక్ష పడేందుకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్ కుమార్‌ను, ఎస్సై సత్యనారాయణ, కానిస్టేబుల్ కృష్ణ, శంకర్, విట్టల్‌లను ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు.

రోడ్డు పక్కన బావికి రక్షణగా ముండ్ల కంప చెట్లు

-రోడ్డు పక్కన బావికి రక్షణ గోడ నిర్మించని అధికారులు
-ఆదమరిస్తే అంతే..గాల్లో ప్రజల ప్రాణాలు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి, వల్లంపట్ల, గ్రామాల మధ్య రోడ్డు పక్కన బావి ప్రమాదకరంగా మారింది. బావికి రక్షణగా ముండ్ల కంప చెట్లు రోడ్డు పక్కన ఉన్న బావూలకు రక్షణ గోడ నిర్మించాల్సిన అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వదిలి వేయడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుం దోనని వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం రోడ్డు పక్కన ఉన్న బావూలకు రక్షణ గోడలు నిర్మించడంలో పూర్తిగా విఫలమయ్యాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. బావి పక్కన ముండ్ల చెట్లు ఉండడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణం సాగిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న బావూలకు రక్షణ గోడలు నిర్మించాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

హరీశ్‌రావుని కలిసి కొమ్ము నవీన్ కుమార్



నవతెలంగాణ-ములుగు

మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హైదరాబాదులో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ కొమ్ము నవీన్ కుమార్. ఆయనకొడుకుకు పుట్టిన రోజు దీవెనలు అందించిన మాజీ మంత్రి హరీశ్‌రావు.

ఎమ్మెల్సీ కవితను కలసిన రాజురావు



నవతెలంగాణ-మర్కుక్

జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త చెప్యాల మేఘనరాణి-రాజేశ్వరరావు (రాజు రావు)దంపతులు హైదరాబాదులోని ఆమె నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పూల గుచ్చాన్నాందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత తెలంగాణ ఉద్యమంలో , మహిళలకు చేసిన కృషి మరువలేనిదన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-మద్దూరు

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని రేబర్తి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, గంజాయి, మత్తుపదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. మహిళల పట్ల ఎవరైనా అమర్యాదగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు గంజాయి, మత్తు, పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

కేటీఆర్‌ను కలిసిన మండల బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-ములుగు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును తెలంగాణ భవన్‌లో గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ములుగు మండల జెడ్పీటీసీ అర్జున్ గౌడ్, గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ కొమ్ము నవీన్ కుమార్, నవీన్ కుమార్. నవీన్ కొడుకుకు పుట్టిన రోజు దీవెనలు అందించిన కేటీఆర్.

మృతుడు పోచంరెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ

-మాజీ ఎఫ్డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, బీజేపీ నాయకులు సాయిరెడ్డి శంకర్ రెడ్డిల తండ్రి ఇటీవల మృతిచెందాడు. గురువారం మాజీ ఎఫ్డీసీ చైర్మెన్, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, పీఏసీఎస్ వర్గల్ చైర్మెన్ రామకృష్ణ రెడ్డి, కొండపోచ్చమ్మ మాజీ డైరెక్టర్ మాధవరెడ్డి, నాయకులు గోపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి , రెడ్డి ,ఎంబారెడ్డి, తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కొండపాక

మండలంలోని దుద్దెడ 132 సబ్ స్టేషన్ పరిధిలో గల మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో ఏఈ సత్యం తెలిపారు. తిమ్మారెడ్డిపల్లి, అరెపల్లి, వెలికట్ట, మేదినీపూర్, కుకునూర్ పల్లి, మంగోల్, లకుడారం, బొబ్బాయిపల్లి, ముద్దాపూర్, మాత్‌పల్లి తదితర గ్రామాల్లో ఉదయం 12 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

90 శాతం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే

-కమిషనర్ రమేష్ కుమార్



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వే ప్రక్రియ దుబ్బాక మున్సిపల్ పరిధిలో 90 శాతం వరకు పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ తెలిపారు. మరో మూడ్రోజుల వరకు 100 శాతం పూర్తవుతుందని, ఈ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గురువారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో జరుగుతున్న సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఇంచార్జ్ శానిటరీ ఇన్ స్పెక్టర్ దిలీప్,వార్డు ఆఫీసర్ మల్లికార్జున్,మున్సిపల్ సిబ్బంది పలువురున్నారు.

జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్‌గా కె. శ్రీనివాస్



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ గా కె. శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ బి.కిషన్ పదవీ విరమణ చేయడంతో చిన్న కోడూరు ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌ను ఇంచార్జి ప్రిన్సిపాల్‌గా నియమించారు. కళాశాల అభివృద్ధి, ఉత్తమ ఫలితాల సాధనకు తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

ధ్యానంతో మానసిక ఒత్తిడిని జయించవచ్చు




నవతెలంగాణ-నంగునూరు

ధ్యానంతో మానసిక ఒత్తిడిని జయించవచ్చని ధ్యాన శిక్షకులు భారతి, మహేందర్‌లు అన్నారు. గురువారం నంగునూరు ప్రభు త్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పరీక్షల సమ యంలో ఏ విధంగా ఒత్తిడికి గురికాకుండా వుండాలో సూచించారు. ప్రతి ఒక్కరూ ధ్యానము నిత్య జీవితంలో దినచర్యగా అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, అధ్యాపకులు జ్యోతి, భీం రావు,భరత్ రాజ్, కవిత, స్వామి, అశోక్, బాల్ లింగం, రేవంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండరే మారింది.. కానీ బతుకులు..

- పొట్టకూటి కోసం తప్పని ముప్పిడ కష్టం
- ఇంకా గుడిసెలోనే జీవనం



నవతెలంగాణ-గజ్వేల్

ఒకరోజు పొట్ట గడవాలంటే ముప్పుడే కష్టం చేయవలసింది. తరాలు మారిన తల రాతలు మారటం లేదు. ప్రతి ఏటా క్యాలెండర్ మారుతుంది తప్ప తమ బతుకులు ఏమి మార్పు లేదు. రెక్కల కష్టమేమీ లేనిది నోటిలోకి బుక్కెడు బువ్వ దొరకదు. కాయ కష్టం రాళ్ల రప్పలు కొట్టాలంటే ఒళ్ళు కుళ్ళు అవుతుంది. గురువారం గజ్వేల్ పట్టణంలో బండలు కొడుతున్న వడ్డెరలను నవతెలంగాణ విలేఖరి పలకరించారు. దీంతో పలు విషయాలు పంచుకున్నారు. ఏ కాలమైనా తమ బతుకులు తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వాలు మారిన మా బతుకుల విషయంలో పట్టించుకునే నాథుడు లేకపోయారు. ఓట్ల ముందు నోటితో చెప్పి వెళ్ళిపోతున్నారు. ఇప్పటికీ పూరిగుడిసెలోనే కాలమెల్లదిస్తున్నాం. అంటూ వడ్డెరలు, కాశొల్లు తమ బతుకుదెరువు గురించి గోస వెళ్ళబోస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్, దుబ్బాక, సిద్దిపేటతో పాటుపలు మండలాల్లో వడ్డెరలు, కాసోళ్ల రాళ్ల కొట్టి జీవనం గడుపుతున్నారు. తరతరాలుగా ఇదే పనిపై ఆధారపడి జీవిస్తున్న ఆ కుటుంబాలకు ప్రభుత్వాలు మారినా వారి జీవన విధానంలో మార్పు తీసుకురావడం లేదు. ఓట్లు వేయించుకొని సీట్లు పొందే ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాలు వారిని పట్టించుకోవడం లేదు. జిల్లాలో 50 వేల మంది వరకు బండలు, గుట్టలు కొట్టి జీవిస్తున్న వారు ఉన్నారు. రోజంతా రెక్కలు ముక్కలు చేసుకొని కొండలు, గుట్టలను కంకరగా మార్చేందుకు తన శరీరంలో ఉన్న రక్తాన్ని దార పోస్తున్నారు. పొద్దంతా చేసిన సరైన కూలి పడడం లేదు. రోజుకు ఒక ట్రాక్టర్ కంకర కొట్టాలంటే ఒక వ్యక్తికి రూ.400లు సైతం కూలి పడడం లేదని ఆవేదన చెందుతున్నారు. వచ్చిన దానిలోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కాంట్రాక్టర్ మాత్రం ఒక్కొక్క టాక్టర్ను రూ.1500 నుంచి రూ.2వేల వరకు విక్రయించుకుంటున్నారు. దశాబ్దాల కాలంగా పూరి గుడిసెలోనే ఉంటూ జీవనం గడుపుతున్నారు. అద్దె ఇంట్లో ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఒక్కొక్క ఇంటి అద్దె రూ2500 నుంచి రూ3000 వరకు ఉంటుందని వారు తెలిపారు. వచ్చిన కూలీల్లోనే కుటుంబ పోషణ అద్దే ఇతర ఖర్చులను విల్లదీస్తున్నామన్నారు. పిల్లలను సర్కారు బడిలోనే చదివిస్తున్నాం. వారి పుస్తకాల సైతం ఖర్చులు ఎక్కువనే అవుతున్నాయి. ప్రభుత్వం ఎన్నికల ముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఇస్తామని చెబుతూ వస్తుంది తప్ప తామంతా దరఖాస్తులు పెట్టుకొని దశాబ్దాలుగా గడుస్తున్న నోచుకోలేకపోతున్నాం. మా కుటుంబంలో వృద్ధులకు ఫించన్‌లు కూడా రావట్లేదు. ధరలు పెరుగుతున్న తమకు కూలీ రేట్లు పెరగడం లేదు. బతుకు జీవుడా అంటూ కుటుంబాలను గడుపుతున్నాం అంటూ వడ్డెర కార్మికులు ఆవేదన చెందారు. ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి, తమకు కూడా ఆరోగ్య భీమా, ఆరోగ్య భద్రత తదితర కార్డులను అందించాలి. అదేవిధంగా కూలీ నాలు చేసుకునే వారికి ప్రభుత్వం రూ.1500లు, మహిళలకు రూ.2500 పథకాన్ని అమలు చేస్తే ఇలాంటి కుటుంబాలకు కొంత కుటుంబ పోషణకు అవకాశం ఉంటుంది. ప్రభుత్వం పథకాల అమలుపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయండి



తాము గుడిసెలోనే జీవిస్తున్నాం. వర్షాకాలం వనాలకు, చలికాలంలో చలికి మా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతు న్నాం. కాబట్టి మా పరిస్థిని అర్థం చేసుకుని ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి. మాలో కొందరు అద్దె ఇండ్లల్లో ఉంటూ..ఆ అద్దె కట్టలేకపోతున్నారు. కావున ప్రభుత్వం కనికరించి ఇండ్లు మంజూరు చేయాలి.

-కొండయ్య

గుర్తింపు కార్డులు ఇవ్వండి



ప్రభుత్వం వడ్డెరలకు గుర్తింపు కార్డు, ఆరోగ్య భీమా కల్పించాలి. గుడిసెలో నివసిస్తున్న వారు అన్ని కాలల్లో ఇబ్బందులకు గురై ప్రాణాలు పోతున్నాయి. గుర్తింపు కార్డు, ఆరోగ్య భీమా లేక మరణించిన వారి కుటుంబాలు బ్రతకం కష్టంగా మారుతుంది. కావున వాటిని ప్రభుత్వ అందిచాలి. చదువుకున్నవారికి స్వయం ఉపాధి కల్పించాలి.

-పల్లెపు సురేష్

ఇల్లు, వాకిలి లేనివారిని ప్రభుత్వం ఆదుకోవాలి



ఇల్లు, వాకిలి లేని వారిని ప్రభుత్వం ఆదుకోవాలి. గజ్వేల్‌లో చాలా కుటుంబాలు మా మాదిరిగానే జీవిస్తున్నారు. అందర్నీ గుర్తించి ప్రభుత్వం ఉపాధి చూపించాలి. చిన్న చిన్న కంపెనీలు ఏర్పాటు చేస్తే బ్రతుకు తెరువు దొరుకుతుంది. గజ్వేల్ పట్టణంలో గుడిసెలు వేసుకొని ఉంటున్నాం. అన్ని కాలాల్లో కష్టమే ఉంది. మా కష్టాలు తీరేది ఎప్పుడో సర్కారు పట్టించుకోవాలి.

-కనకవ్వ

సరైన కూలి పడటం లేదు



పొద్దంతా రెక్కలు ముక్కలు చేసుకుని బండలు కొడితే సరైన కూలి పడటం లేదు. ఆరోగ్యాలు సరిగా ఉండటం లేదు. ఆరోగ్య భద్రత ప్రభుత్వం కల్పించాలి. బీమా సౌకర్యం ఇవ్వాలి. 60 ఏండ్లు నిండిన వారికి పింఛను మంజూరు చేయాలి. ఇటీవల ప్రభుత్వం మహిళలకు రూ.2500 అమలు చేయాలని విజ్ఞప్తి. కూలీలకు రూ.1500 కూడా అమలు చేయాలి

- మమత

ఫ్లవర్ అండ్ హార్టికల్చరల్ ఫెస్టివల్‌లో రైతులు

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రపతి నిలయము, సికింద్రాబాద్ బొల్లారంలో గురువారం నిర్వహిస్తున్న "ఫ్లవర్ అండ్ హార్టికల్చరల్ ఫెస్టివల్" (ఉద్యాన ఉత్సవ్) కార్యక్రమానికి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం క్రింద పనిచేస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం, పెద్దపల్లి జిల్లా నుంచి వివిధ గ్రామాలకు చెందిన 50 మంది రైతులను పంపిస్తుంది. ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం గౌరవ ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పెద్దపల్లి జిల్లా రైతులతో వివిధ పంటల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి, పత్తి, మొక్కజొన్నతో పాటు ఉద్యాన పంటలు పండించాలని వారు సూచించారు. జిల్లాలోని కొన్ని గ్రామంల్లో కూరగాయలు పండించే విధంగా "మన ఊరు-మన కూరగాయలు" కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా రైతులకు సూచించారు. రానున్న ఆరు నెలల కాలంలో ఈ కార్యక్రమాన్ని కొన్ని గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని కృషి విజ్ఞాన కేంద్రము, రామగిరి ఖిల్లా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్. డి.విజయ, కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అండ్ హెడ్ డాక్టర్.ఎ. శ్రీనివాస్, ఉద్యాన శాస్త్రవేత్త బి. భాస్కరరావు, విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్. టి. వినోద్ కుమార్, రైతులు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో బీఆర్ఎస్ క్యాడర్ సిద్ధంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ఆయన ఇంటిలో దౌల్తాబాద్ బీఆర్ఎస్ నేతలు కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎక్కువ స్థానాలు గెలుపొందేలా ప్రయత్నాలు చేసుకోవాలని స్థానిక నేతలకు సూచించారు. గతంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల విషయంలో పూర్తిగా విఫలమైందని ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దుబ్బాక సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, దౌల్తాబాద్ మండలం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దేవేందర్, నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు ఫ్యాన్లు బహుకరణ చేసిన కాలేజ్ డైరెక్టర్

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేడు కళాశాల సీపీడీసీ కాలేజ్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ మెంబర్ తలకొక్కుల లక్ష్మణ్ కళాశాలకు ఎనిమిది క్రాంప్టన్ ఫ్యాన్లు డొనేట్ చేశారు. గురువారం లక్ష్మణ్ మాట్లాడుతూ కళాశాలలో చదివే విద్యార్థినీల్లో ఎక్కువ మార్కులు పొందే వారికి (ఒక్క గ్రూప్ లో ఒక్కరికి) సిల్వర్ మెడల్స్ అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. అనిత అబ్రహం మాట్లా డుతూ కళాశాలకు విద్యార్థినిలకు విద్యాపరమైన ఎలాంటి అవసరానికైనా ముం దుండే మంచి మనసున్న వారని కొనియాడారు. మీ కుటుంబానికి ప్రభుత్వం మహిళా కళాశాల ఎప్పుడు రుణపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తలకొక్కుల దుర్గాప్రసాద్, తలకొక్కుల కృష్ణకాంత్, కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ కమలా క్రిస్టియన్, బి శ్రీలత, పాల్గొన్నారు.



శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 10 నుంచి మిడిదొడ్డి మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అర్చకులు రాజగోపాలచారి, ఆలయ కమిటీ అధ్యక్షులు కుంట నారాయణ తెలిపారు. గురువారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయం వద్ద విలేకరులతో వారు మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. తిప్పొచ్చావ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు నేరెళ్ల రాజు, మల్లేశం, రాజేశం, వెంకట్ గౌడ్, బిక్షపతి, పరశురాములు, మల్లయ్య వెంకటయ్య, స్వామి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన డీఈవో

నవతెలంగాణ-సిద్దిపేట

టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా క్యాలెండర్, డైరీని సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఈ.శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులతో, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, మండల విద్యాధికారి యాదవ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ సామాజిక బాధ్యత గల సంఘంలో పని చేస్తూ, పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న అందరికీ అభినందలు తెలియ జేశారు. అదేవిధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొప్పెట్ల యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు జి. వెంకట కిరణ్, జిల్లా కార్యదర్శులు కె. ప్రశాంత్ కుమార్, జి . ప్రవీణ్ కుమార్, కే కనకరాజు, జిల్లా కమిటీ సభ్యులు తలారి కనకయ్య, జై నరసింహులు, పి రాజు, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లేఖకు టీటీడీ అనుమతి స్వాగతించదగ్గ విషయం

- సర్పంచ్‌ల ఫోరం మండల కార్యదర్శి రవీందర్ గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖకు తిరుమలలో అనుమతిని ఇస్తూ టీటీడీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని సిద్దిపేట అర్బన్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ కార్యదర్శి, ఇన్సాన్పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ గతంలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలు తిరస్కరించడంతో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. ఆంధ్ర సీఎం చంద్రబాబు అంగీకారం మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని, వారానికి నాలుగు సిఫార్సు లేఖలు అనుమతించేందుకు అంగీకారం తెలపడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మద్దూరు

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ను మద్దూరు మండలంలోని రేబర్తి పాఠశాలలో ఎంఈఓ జి.వరదరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల అనునిత్యం పోరాటం చేసేటువంటి సంఘంగా అభివర్ధించాడు. ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. అదే విధంగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వృత్తి నిబద్ధత సామాజిక బాధ్యతగా నిర్వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రభాను, కిష్టయ్య, మల్లేశం, నర్సింలు, రాములు ,సంపత్, జయశ్రీ శిరీష,రవి, చంద్ర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ కవిత, కనకయ్య భాస్కర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హలో బీసీ..చలో హైదరాబాద్



నవతెలంగాణ-నంగునూరు

సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకుని నేడు ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీల భారీ సభకు బీసీ కులాలు, కుల సంఘ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ నంగునూరు మండల ఉపాధ్యక్షులు అప్పల శేఖర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ బీసీ డిక్లరేషన్ పేరుతో బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లాగానే మళ్లీ తెలంగాణ బీసీలను కూడా మోసం చేయకుండా అందరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారం వచ్చిన ఆరు నెలల లోపే బీసీ కుల గణన అని చెప్పి కేవలం అసెంబ్లీ తీర్మానంతోనే సరిపెట్టేశారన్నారు. బీసీ కమీషన్ ఇప్పటి వరకు ఈ విషయంలో ఏం చేసిందో ఎవరికీ తెలియదన్నారు. బీసీ సబ్ ప్లాన్ జాడ లేదని, స్థానిక సంస్థలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి చట్టపరమైన అడ్డంకులు పెద్దగా ఏమీలేవని చెప్పారు. ఇప్పటికే సమగ్ర కుటుంబ సర్వేలో తెలంగాణలో బీసీల శాతం 54 శాతం అని తేలిందని తెలిపారు. దాని ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ ను 42 శాతం పెంచుతూ ఒక ఆర్డినెన్సు ముందు జారీ చేయండని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

చదువుల తల్లి

నవతెలంగాణ - సిద్దిపేట

ఆడుతు పాడుతు అల్లరి చేస్తూ
నవ్వుల మల్లెల సావిత్రిబాయికి
చిన్ననాటే జ్యోతిరావుపూలేతో వివాహము
ఐనా సావిత్రి ఆశలు ఆశయ సంకల్పనకై
భర్త చెంతనే అక్షరాలనొంది
అగ్రవర్ణముల కోపాగ్నిలందు
అదరక బెదరని సావిత్రి
బాలిక విద్యకై శ్రీకారం
తొలి ఉపాధ్యాయురాలుగా ప్రయాణం
రాళ్ళ, పేడల వర్షాలు కురిసినా
గమ్యం చేరిన సావిత్రిబాయి పూలే
బాలికలందరిని ఏకం చేసి
బాలిక బడులనేర్పాటు చేసి
విద్యను పంచిన ఉత్తమురాలు
సతీసహగమన వ్యతిరేక పోరాటం చేసి
స్త్రీ జనోద్ధారణకు చైతన్యం నింపి
మహిళా శక్తిని మేల్కొల్పి
గ్రంథ సారములను విప్పి చెప్పి
చరిత్రలో లికించిన సువర్ణ బీజం
సావిత్రిబాయి పూలే జయహొ జయహొ
నేడు నింగికి నేలకు నిచ్చెన లేసేటి
మగువలందరి విజయదరహాస కెరటం
సావిత్రిబాయి పూలేకు జైజైలు.



-కవి.. ఉంద్రాళ్ళ రాజేశం,
సిద్దిపేట, 9966946084.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

-20మందికి రూ.14వేలు జరిమానా
-గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. సోమవారం మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మందికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 మందికి, రూ.14వేలు జరిమానా విధించామన్నారు. సిబ్బందితో గత కొన్ని రోజుల గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ నిర్వహించమన్నారు. 20మందికి మద్యం సేవించినట్లు బ్రీత్ ఎనలైజర్‌తో నిర్ధారణ చేశామన్నారు. గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి జరిమాన విధించారన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీల్లో సిద్దిపేట విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సిద్దిపేట



లాల్ బహదూర్ స్టేడియం హైదరాబాదులో నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో సిద్దిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు మంచి ప్రదర్శనను కనబరిచారని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు మనోహర్ , శారీరక విద్యా ఉపాధ్యాయురాలు పాతూరి సుజాతలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థిని పూజిత, 9వ తరగతి విద్యార్థిని అక్షయ, తమతమ బరువు విభాగాల్లో బ్రాంజ్ పతకాలు సాధించరని తెలిపారు. సిద్దిపేట బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నర్ర భాస్కర్ రెడ్డి నాయకత్వంలో వారికి అందించిన ప్రోత్సాహం కూడా ఈ విజయానికి దోహదం చేసిందన్నారు. జిల్లా క్రీడాధికారి జయదేవ్, పాఠశాల సిబ్బందితో విద్యార్థినీలను అభినందించారు.

ఎమ్మెల్యేలను కలిసిన మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్



నూతన సంవత్సర సందర్భంగా గురువారం ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కొత్త ప్రభాకర్ రెడ్డిలను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచిగా జరగాలన్నారు. ఈ సందర్భంగా ఇరువురు ఎమ్మెల్యేలను శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గజ్వేల్ అభివృద్ధిపై చర్చించినట్లు మున్సిపల్ చైర్మెన్ తెలిపారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం అప్పలాయ చెరువు గ్రామానికి చెందిన గట్టు రవీందర్ ఇటీవలే గుండె పోటుతో మరణించాడు. గురువారం సాయంత్రం మృతుని కుటుంబాన్ని మెదక్ ఎంపీ రఘు నందన్‌రావు పరామర్శించారు. మృతుని భార్య రాధిక, ముగ్గురు కుమార్తెలు రేవతి, హరివర్ధిని, హరిప్రియలు ఉన్నారు. ఆయన వెంట జిల్లా, మండల బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంగీత విద్వాంసుడిని కలవడం మా అదృష్టం

-మాజీ మున్సిపల్ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రపంచ ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు అవఅదిర్‌ఇజ్రా యెల్ , నీకో సౌత్ గ్రోత్ గాల గాలతిక రష్యా దేశస్తురాలను కలవడం మా అదృష్టంగా భావిస్తున్నామని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు గాడి పల్లి భాస్కర్ అన్నారు. గురువారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ వద్ద వ్యవసాయ క్షేత్రంలో సంగీత విధ్వంసుల బృందం విడిది చేశారు. ఈ సందర్భంగా తన గాత్రకచేరిని స్థానిక నాయకులకు వినిపించారు. భారతదేశం అన్నా భారతీయులన్న ఇష్టమని ప్రతి సంవత్సరము ఈదేశం పర్యటించడం ఆనందిస్తామని పేర్కొన్నారు. వారిని భాస్కర్, బోస్ దుబకుంట గాలయ్య రాంచెంద్రచారీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనూప్, పాల్గొన్నారు.

ఐలు ప్రచురించిన పాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణ కేంద్రంలోని కోర్టు హాలులో ఐలు ప్రచురించిన పాకెట్ క్యాలెండర్‌ను సిద్దిపేట జిల్లా జడ్జి సాయి రమాదేవి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది సొప్పదండి హరిశ్చంద్ర, ఐలు ప్రతినిధులు తుమ్మనపల్లి శ్రీనివాసు, అరవిందు తదితరులున్నారు.

ఎస్సీ ఎస్డీఎఫ్ పనులపై సమిక్షా సమావేశం



నవతెలంగాణ-నంగునూరు

ఎస్సీ ఎస్డీఎఫ్ పనులపై గురువారం నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో సమిక్షా సమావేశం నిర్వహించారు. ఇంచార్జి ఎంపీడీఓ ప్రభాకర్ రావు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు నంగునూరు మండలం లోని ప్రత్యేక అధికారులు సమావేశానికి హాజరైయ్యారు .ఎస్సీ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ 2025-26 (ఎస్సీ ఎస్డీఎఫ్) పనులను గుర్తించడం, ప్రతిపాదన తదితర అంశాలపై చర్చించారు.ప్రత్యక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు

నవతెలంగాణ-గజ్వేల్



మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో అనారోగ్యంతో బయన్నగారి పెద్ద రాములు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాపరెడ్డి, కౌన్సిల్ సభ్యులు బొగ్గుల చందు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం రాములు కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నవాజ్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

4న లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

216వ లూయిస్ బ్రెయిలీ జన్మదినం పురస్కరించుకొని మహిళా శిశు వయోవృద్ధుల, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 4న శనివారం జిల్లా కలెక్టరేట్‌లో వేడుకలు ఉంటాయని గురువారం ఆ శాఖ జిల్లా అధికారి సిహెచ్.శారద తెలిపారు. కావున ఈ కార్యక్రమముకు జిల్లాలోని అంధులు అందరూ పాల్గొని ఆ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆమె ప్రకటనలో తెలిపారు.

రైతులు రసాయన మందులు వాడకంలో జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-తొగుట



రైతులు రసాయన మందులు వాడకం లో జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున అన్నారు. గురువారం మండలంలోని పెద్ద మాసాన్ పల్లి గ్రామ రైతు కుకునూరు పల్లి రమేష్ మొక్కజొన్న సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. మొక్కజొన్న పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య కత్తెర పురుగు అధికంగా ఉందన్నారు. ఈ పురుగు పంట వేసిన 15 రోజుల నుంచి పంట కంకి దశ, కోసే వరకు ఆశిస్తుందన్నారు. మోతాదుకు మించి మందులు వాడరాదని, పిచికారి చేసేటప్పుడు రక్షక దుస్తులు వాడాలని సూచించారు. కనీసం కళ్ళద్దాలు, మాస్క్, గ్లౌజులు తప్పనిసరిగా ధరిం చాలని వివరించారు. కళ్ళు, ముక్కు, చెవుల ద్వారా సుమారు 50 శాతం పిచికారి చేసేటప్పుడు రసాయనాలు మనిషిలో వెళ్తాయని చెప్పారు. వీటి ప్రభావం వెంటనే లేకపోయినా దీర్ఘకాలంలో ఆరో గ్యపరమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుం దని పేర్కొన్నారు. పురుగుల మందులను ఉద యం 6 నుండి 9 గంటలు, సాయంత్రం 4 నుండి 6 గంటల లోపు పిచికారి చేసుకోవాలని కోరారు. మధ్యాహ్నం వేళలో పిచికారి చేయకూడదన్నారు. మొక్క 15 రోజుల దశలో ఈ పురుగును గమనిం చినట్లయితే నివారణకు కోసం క్లోరాన్ ట్రీని ప్రోల్ 0.3 ఏం. ఎల్. లీటర్ నీటికి కలిపి పిచికారి చేసు కోవాలని అన్నారు. అదేవిధంగా 30 నుంచి 35 రోజుల దశలో ఎకరానికి నాలుగు కిలోల కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు మొవ్వలో పడేవిధంగా వేసుకోవాలని అన్నారు. అదేవిధంగా 50 నుంచి 55 రోజుల దశలో ఉధృత్తిని గమనించినట్లయితే 0.5 గ్రాములు ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.5 గ్రాములు స్పైనో టోరమ్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలను తెలిపారు.

చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

- గజ్వేల్ సీఐ బి.సైదా

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ప్రజలు విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గజ్వేల్ సీఐ బి. సైదా అన్నారు. గురువారం ప్రగతి ఒకేషనల్ జూనియర్ కాలేజ్ గజ్వేల్ విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణపై, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, నిర్మూలన గురించి, మానవ అక్రమ రవాణా నిర్మూలన, గుడ్ టచ్, బాడ్ టచ్,సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించమన్నారు. ఎవరు బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, మానవ అక్రమా రవాణా గురించి సమాచారం ఉంటె తప్పకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తెలియని వ్యక్తులు నుండీ వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలూ అడిగితే చెప్పవద్దన్నారు.విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435,100కాల్ చేయాలన్నారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని, ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ మెట్టయ్య చౌదరి, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే క్రైమ్ రేటు పెరిగింది

- టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం



నవతెలంగాణ-సిద్దిపేట

గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నో కేసులను కప్పిపుచడం వల్లే క్రైమ్ కేసులు తగ్గాయని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే క్రైమ్ ఎక్కువ జరిగిందని టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తనపై అక్రమంగా 23 కేసులు బనయించారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పోలీసులు, చట్టం తమ పని తాము చేసుకుంటున్నాయనీ, ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదు కాబట్టి కేసులు పెరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక క్రైమ్ పెరిగింది అన్న బీఆర్ఎస్ నాయకుల మాటల్లో వాస్తవం లేదన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా ప్రజలు వాటిని నమ్మే స్థితిలో లేరన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఎంఈఓ వరదరాజు, గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూటీఎఫ్ టీచర్ల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మద్దూరు మండల అధ్యక్షులు రంగు రాజమల్లు, ఉపాధ్యక్షులు ఆరె లక్ష్మి నర్సయ్య, కోశాధికారి చంద్రయ్య, కార్యదర్శులు నర్సింహులు, ప్రతాప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్టీయూ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వర్గల్

2025 సంవత్సర క్యాలెండర్‌ను ఎస్టీయూ వర్గల్ మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్య అతిధులుగా నెంటూరు, వర్గల్ కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనకరాజు, వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డిలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీటీల సమస్యల పరిష్కారం కోసం ఎస్టీటీ సంఘం ఎంతో కృషి చేస్తుందని, ఎస్టీటీలను ఓటు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మోహినుద్దీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర్ రావు, జిల్లా బాధ్యులు రాజు, గోపాల్, మండల బాధ్యులు, కె.రాజు మారుతీ, తదితరులు పాల్గొన్నారు.

5న ప్రెస్‌క్లబ్‌లో బాల సాహిత్య సమావేశం

నవతెలంగాణ-సిద్ధిపేట



పెందోట బాల సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో బాల సాహిత్య సమావేశం నిర్వహిస్తున్నామని పీఠం అధ్యక్షులు పెందోట వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం సమావేశ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కవితల పోటీ 2024 బహుమతుల ప్రధాన సభ, పుస్తకాల ఆవిష్కరణ సభ ఉదయం 10 గంటలకు జరుగునని, ముఖ్యఅతిథిగా బాల సాహిత్య వేత్త డాక్టర్ కాసర్ల నరేష్ రావు హాజరవుతారని తెలిపారు. కవులు, కళాకారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, వర్కోలు లక్ష్మయ్య పరశు రాములు, రాములు, అనిశెట్టి సతీష్ పాల్గొన్నారు.

మేరు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సంతోష్‌కు సన్మానం

నవతెలంగాణ- దౌల్తాబాద్



దుబ్బాక నియోజకవర్గ మేరు సంఘం అధ్యక్షులు దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన సంతోష్‌ను బీఆర్ఎస్ నియోజకవర్గ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ గురువారం సన్మానం చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరు సంఘం అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న యువ నాయకులు సంతోష్ ఎన్నిక కావడం పట్ల ఆయనను అభినందించారు. రానున్న రోజుల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోని నియోజకవర్గ బాధ్యతలు తీసుకున్న సంతోష్ మేరు సంఘం బలోపే తానికి గ్రామ స్థాయిలో పర్యటించి జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చుకో వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంచమి స్వామి, జర్నలిస్టులు నగేష్, రాజి రెడ్డి, పాల్గొన్నారు.

సామాన్యుల గొంతుకగా 'నవతెలంగాణ' దినపత్రిక

నవతెలంగాణ-రాయపోల్

నిజాలను నిర్భయంగా వాస్తవాలను వార్తలుగా అందించడంలో నవతెలంగాణ దినపత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని అనుదినం ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ న్యాయం వైపు పోరాటం చేస్తుందని రాయపోల్ ఎంపీడీవో బాలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నవ తెలంగాణ దినపత్రిక జర్నలిస్టు పుట్ట రాజు ఏర్పాటు చేసిన 2025 క్యాలెండర్ ఆవిష్కరణలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంలో నవతెలంగాణ దినపత్రిక ఎల్లవేళల కృషి చేస్తుందన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను వెలికి తీయడమే కాకుండా ప్రజల పక్షాన నిలబడి ఆ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నవతెలంగాణ కృషి చేస్తుందన్నారు. పేదోడికి అండగా ప్రశ్నించే గొంతుకగ నవతెలంగాణ సామాన్యుడి పక్షాన సామాజిక హక్కుల కోసం పని చేస్తుందన్నారు. నవతెలంగాణ దినపత్రిక రాబోయే రోజులలో మరెన్నో శిఖరాలు అధిరోహించి మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇలాగే ఇకముందు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్వైజర్ షబానా, పంచాయతీ కార్యదర్శులు శివకుమార్, భాగ్యలక్ష్మి, మాధవి, స్వప్న, లావణ్య, యాదగిరి, పరమేశ్వర్, పూర్ణచందర్, నాగరాజు, విజయ్ కుమార్, గణేష్, మాషుమ్ అలీ, ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



బాలల హక్కులు, చట్టాలపై అవగాహన

నవతెలంగాణ- దౌల్తాబాద్



బాలల సంరక్షణ, హక్కులు చట్టాలపై అవగాహన కార్యక్రమం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగిందని జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ నర్సింలు అన్నారు. గురువారం మండలంలోని దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలల హక్కులు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బాలల హక్కులు, చట్టాలు, పోక్సో యాక్ట్ ,సెల్ఫ్ అవేర్నెస్ బాల కార్మికుల గురించి, బాల్య వివాహాల గురించి పిల్లలకి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు గల బాల బాలికల యొక్క రక్షణ, సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తుందన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్, బాలల అబ్యూజ్ ,బాల కార్మికులను బడిలో చేర్పించడం మొదలగు కార్యక్రమలు నిర్వహిస్తామని తెలిపారు. బాలలకు ఏ సమస్య వచ్చిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేయాలని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ 24 గంటలు అందు బాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశా ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం

- ప్రజ్ఞాపూర్ పరిసరాల పరిశుభ్రతపై కళాకారుల ప్రదర్శన



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యంగావెలగాలని రేవంతన్న నాయకత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని సంస్కృతిక సారధి కళాకారుల టీం లీడర్ శ్యామ్ తెలిపారు. గురువారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 15వ వార్డులో కళాకారుల చేత ప్రభుత్వ పనితీరుపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జురి రవికుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో వార్డు కౌన్సిలర్ నేతృత్వంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల చేత రామాలయం గుడి వద్ద అవగాహన కల్పిస్తుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్, పరిసరాల పరిశుభ్రత, ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంపైన ప్రజలకు వివరించా మన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు 6 గ్యారం టీలపైన ఆటపాటలతో అలరించడం జరిగిందన్నారు. ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలోసాంస్కృతిక సారథి కళాకారులుసనువాల కనకయ్య,పిల్లుట్ల ప్రకాష్ ,గెంటే హరిప్రసాద్,తండ బిక్షపతి, రాచపల్లి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ, ఫిట్‌మెంట్‌లను 50 శాతం చేయాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి



అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం వద్ద మండల విద్యాధికారి అంజగౌడ్ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పీఆర్టీయూ మండల అధ్యక్షులు సిద్ది వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పీఆర్సీ, ఫిట్మెంట్ (మూల వేతన పెంపు) 50 శాతం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కనీసం రెండు డీఏలను విడుదల, చేయాలనీ, సీపీఎస్ రద్దు, హెల్త్ కార్డుల జారికి తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంను కోరారు. పీఆర్టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమైనదని ధీమాను వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ఏప్పుడూ ముందంజలో వుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బెంద్రం చెంద్రారెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, బాలకిషన్, భగవాన్, మధుసూదన్ రెడ్డి, హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-గజ్వేల్



బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మల్లన్న సాగర్ పరిధిలోని పల్లె పహాడ్ గ్రామం చెందిన శనిగరం బిక్షపతికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ బాధ్యత కుటుంబాలకు సీఎం భరోసా పథకంతో ఎంతో మేలు చేశారని ఆయన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను ఆదుకోవడం లేదని ఆవేదన చెందారు. నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మల్లన్న సాగర్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో నాయకులు నవాజ్ మేరా, చందు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- దౌల్తాబాద్



సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, దుబ్బాక శాసనసభ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేయడం జరిగిందని బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ఎమ్మెల్యే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఎంపీటీసీల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు బండారు దేవేందర్, గజ్వేల్ సోషల్ మీడియా ప్రతినిధి నీరుడు తిరుపతి, డైరెక్టర్ చందు, సంబగ అరుణ్, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే

దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన జనగామ దినేష్ రెడ్డి కూతురు మొదటి పుట్టినరోజు వేడుకలకు గురువారం దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం గొప్ప చదువులు చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని చిన్నారిని దీవించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు రహిమొద్దీన్, నియోజకవర్గ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ అప్పవారు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మోహనరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

